నీట్ పోటీలో ఇలా గెలిచా!

డాక్టర్ కలను సాకారం చేసే నీట్ యూజీ పరీక్షను ఏటా ఎంతోమంది విద్యార్థులు రాస్తుంటారు. మన రాష్ట్రం నుంచి చాలామంది విజయం సాధిస్తుంటారు కూడా. అయితే శ్రీకాకుళానికి చెందిన వరుణ్ చక్రవర్తి ఈ పరీక్షలో దేశంలోనే మొదటి ర్యాంకు సాధించి తెలుగు విద్యార్థుల సత్తా చాటాడు. దేశవ్యాప్తంగా లక్షల మందితో పోటీపడి తానెలా మొదటి ర్యాంకు సాధించాడో, ఇందుకు అనుసరించిన వ్యూహం ఏంటో చదువుతో పంచుకున్నాడు. ఆ వివరాలు తన మాటల్లోనే..

మంచి ర్యాంకు వస్తుందని ముందు నుంచి తెలుసు. కానీ మొదటి ర్యాంకు వస్తుందని రెండోసారి కీ విడుదలయ్యాకే తెలిసింది. పరీక్ష అవ్వగానే వచ్చిన కీలో ఒక బిట్ తప్పుపోవడం వల్ల 715 మార్కులే వచ్చాయి అనుకున్నా. కానీ తర్వాత సవరించిన ఫైనల్ కీ ద్వారా ఆ బిట్ కూడా నేనిచ్చిన జవాబే కరెక్ట్ కావడంతో మొత్తం 720 మార్కులు వచ్చినట్టయ్యింది. అయితే ఇదేమీ అనుకోకుండా వచ్చిన ఫలితం కాదు. రెండేళ్లుగా దీని కోసం శ్రమిస్తున్నా. పందలకొద్దీ టెస్టులు రాశా. ఆ తర్వాతే మొదటి ర్యాంకు వచ్చింది.

« పదోతరగతి వరకూ ఏం చదవాలి, ఎటువైపు వెళ్లాలి అనేదానిపై పెద్దగా ఆలోచన ఉండేది కాదు. కానీ టెన్త్‌కి వచ్చాక మ్యాథ్స్ చేయడం కొంచెం ఇబ్బందిగా అనిపించేది. అదే సమయంలో నెమ్మదిగా బయాలజీ మీద ఆసక్తి పెరిగింది. దాంతో ఇంటర్‌లో ఎంపీసీ బదులు బైపీసీ తీసుకున్నా. మొదటి సంవత్సరం ఆరంభం నుంచే జనరల్ సిలబస్‌కు సమాంతరంగా నీట్‌కు ప్రిపరేషన్ జరిగేది. వారానికి ఒకసారి కాలేజీలో పరీక్ష పెట్టేవారు. సిలబస్ పూర్తయ్యాక రివిజన్ టైమ్‌లో వారానికి రెండు టెస్టులు జరిగేవి. ఏడాది చివరల్లో పూర్తిగా మొదటి సంవత్సరం ఎగ్జామ్స్‌లో మంచి మార్కులు తెచ్చుకోవడంపై దృష్టి పెట్టాను. అలాగే ఇంటర్ రెండో సంవత్సరం ప్రారంభంలో తొలి మూడు నెలల్లోపే సిలబస్ ఒకసారి చదవడం పూర్తయ్యింది. తర్వాత నుంచి టెస్టులు రాయడమే పని. నీట్‌కు రెండు నెలలు ఉన్నాయనగా రోజూ గ్రాండ్ టెస్టులు రాసేవాడిని. ప్రతి టెస్ట్‌లోనూ 700 నుంచి 720 మార్కులు వచ్చేవి. అలా మొదటి నుంచి కోచింగ్ తీసుకోవడం వల్ల ఈ ర్యాంకు సాధించడం పెద్ద కష్టమేం కాలేదు.

« మన వద్ద ఎక్కువమంది విద్యార్థులు స్టేట్ సిలబస్ చదువుతుంటారు. కానీ నీట్ జాతీయస్థాయి పరీక్ష కావడం వల్ల కొన్ని పాఠాలు అక్కడికీ ఇక్కడికీ కొంత తేడాగా ఉంటాయి. పరీక్షలకు స్టేట్ సిలబస్‌ను క్షుణ్ణంగా చదువుతూనే నీట్ కోసం ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను ఫాలో అవ్వాలి. పరీక్ష మొత్తం ఆ పుస్తకాల నుంచే వస్తుంది కాబట్టి వాటిని మాత్రం ఎక్కడా ఏ పాయింట్ మిస్ అవ్వకుండా ఇండెక్స్‌తో సహా చదువుకోవాలి. ఎంత చదువుతామో దానికి తగ్గ సాధన తప్పనిసరి.

« నాకు 'ఎర్రర్ బుక్' అని ఒక పుస్తకం ఉండేది. ప్రతిసారీ టెస్ట్ రాసేటప్పుడు ఏ ప్రశ్నలకు తప్పు జవాబులు రాశానో, ఎక్కడ మార్కులు పోయాయో అందులో రాసుకునేవాడిని. ఆ కాన్సెప్ట్‌లు మళ్లీ చదివి, ఆ ప్రశ్నలు మళ్లీ సాధన చేసేవాడిని. వాటికి అనుబంధంగా ఎన్నిరకాలైన ప్రశ్నలు రావడానికి అవకాశం ఉందో అన్నీ చదివేవాడిని. అలా తప్పు అనేది జరగకుండా జాగ్రత్తపడ్డాను.

కెమిస్ట్రీ

సాధారణంగా కెమిస్ట్రీ అంతా ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచే ఇస్తారు. ఆర్గానిక్, ఇనార్గానిక్, ఫిజికల్... మొత్తం అన్నింటిలో ఫిజికల్ కెమిస్ట్రీలో అప్లికేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. మిగతాది ఎక్కువ థియరీ బేస్డ్‌గా ఉంటుంది. పుస్తకంలో ఉన్నది ఉన్నట్టుగా మొత్తం ప్రతి వాక్యం చదువుకోవాలి. నేను అలాగే చేశాను.

● ఇది కొంచెం మెమరీ బేస్డ్ కావడంతో ఎగ్జామ్ ముందు వరకూ చూసుకుంటూనే ఉన్నాను. ఆర్గానిక్ ఎంతో కొంత అప్లై చేయడానికి ఉంటుందిగానీ మిగతావి అలా కాదు. గుర్తుపెట్టుకోవడం అవసరం. కొంతకాలంగా నీట్‌లో థియరీ బేస్డ్ ప్రశ్నలే ఎక్కువగా వస్తున్నట్లు గమనించాను. దానికి తగినట్టే నేను ప్రిపేర్ అయ్యాను.

● జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటే పరీక్షలో కెమిస్ట్రీని 45 నుంచి 50 నిమిషాల్లో రాసేయవచ్చు. మిగతా సమయాన్ని ఇతర విభాగాలకు వాడుకోవచ్చు. నేను అలాగే చేశాను. ఈ టైమ్ అలవాటయ్యేలా ప్రాక్టీస్ చేయాలి.

ఫిజిక్స్ ఎలా అంటే..

మొదట్లో ఫిజిక్స్ సన్నద్ధతకు ఎక్కువ టైం దొరుకుతుంది. అలాంటి సమయంలోనే క్లాసులు బాగా విని థియరీ, అప్లికేషన్ రెండూ సాధన చేశాను. లెక్కలు ప్రాక్టీస్ చేయడంతోపాటు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను కూడా బాగా చదివి ప్రిపేర్ అయ్యాను. ఇంతకుముందు సంవత్సరం విద్యార్థులు రాసిన పేపర్లు అన్నింటినీ మళ్లీ సాధన చేసేవాడిని. ఫిజిక్స్‌కు సంబంధించి లెక్కల్లో చాలామంది విద్యార్థులు ఒక తప్పు చేయడం గమనించాను. వారు కాలిక్యులేషన్ బేస్డ్‌గా ఉన్న లెక్కలు త్వరగా నేర్చేసుకుంటారు. కానీ థియరీ బేస్డ్‌గా ఉన్నవాటిపై పెద్దగా దృష్టిపెట్టరు. కానీ అది సరైన వ్యూహం కాదని నా భావన. మొదట్లోనే థియరీ ఆధారిత ప్రశ్నలు బాగా నేర్చుకుంటే తర్వాత కాలిక్యులేషన్ బేస్డ్‌వి చేయడం సులభం. దానివల్ల ఎగ్జామ్‌లో రెండు రకాలూ బాగా రాయగలిగే నమ్మకం వస్తుంది. బిట్ పోకుండా ఉంటుంది. ఎక్కడ చదివినా స్టాండర్డ్ బుక్స్ ఫాలో అయితే సరిపోతుంది.

బోటనీ, జువాలజీ

బయాలజీ పూర్తిగా గుర్తుపెట్టుకునేదే. తొలి ప్రాధాన్యం దీనికే ఉంటుంది. పరీక్షల్లో కూడా విద్యార్థులకు సమానంగా మార్కులు వచ్చినప్పుడు ర్యాంకులు ఇచ్చేందుకు ఈ విభాగపు మార్కులనే పరిగణనలోకి తీసుకుంటారు. అందువల్ల ఈ సబ్జెక్టుకు నేను అత్యంత ప్రాధాన్యం ఇస్తూ చదివాను. స్టేట్ సిలబస్‌కూ ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలకూ ఉన్న తేడాను అనలైజ్ చేసుకుంటూ పరీక్షకు, ప్రశ్నకు తగినట్టుగా జవాబులు ఇవ్వడం సాధన చేశాను. జాతీయస్థాయి పరీక్ష రాస్తున్నప్పుడు పూర్తిగా సెంట్రల్ సిలబస్‌ను దృష్టిలో పెట్టుకునే చదవాలి.

● ఎగ్జామ్‌లో మొదట బయాలజీ సెక్షన్ పూర్తిచేయడం మంచిది. ఆ తర్వాత ఫిజిక్స్, చివర్లో కెమిస్ట్రీ రాయడం వల్ల ముఖ్యమైన బయాలజీ సెక్షన్‌కు ప్రైమ్ టైమ్ ఇవ్వగలుగుతాం. కెమిస్ట్రీ ఎటూ గుర్తున్నవి రాసేదే కాబట్టి చివర్లో అయినా ఫర్వాలేదు. అయితే లెక్కలు చేసేటప్పుడు ఎక్కడా సమయం వృథా కాకుండా చూసుకోవాలి.

- ప్రశ్న చదవడంలో పొరపాటు చేయకూడదు. తెలిసిన ప్రశ్న తప్పు పెడితే ర్యాంకుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అందుకే కచ్చితంగా ప్రశ్నను సరిగ్గా చదివి, అర్థం చేసుకునే తీరాలి.
- అన్నీ వచ్చినట్టు అనిపించినా సరే.. మొత్తం అన్ని ప్రశ్నలు అటెమ్ట్ చేయకూడదు. కచ్చితంగా చాయిస్ తీసుకోవాలి.
- పరీక్ష వ్యవధి 20 నిమిషాలు పెంచడం విద్యార్థులకు మేలు చేసేదే. కానీ మనతోపాటు అందరికీ ఆ సమయం పెరగడం వల్ల పోటీ కూడా ఎక్కువ అవుతుంది. దానికి తగినట్టు ప్లాన్ చేసుకోవాలి.
- నేను రోజుకు 8 నుంచి 11 గంటల వరకూ చదివేవాడిని. అది సరిపోతుందని నా అభిప్రాయం.
- మొబైల్ ఫోన్స్, సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నా.
- పేపర్ ఎలా ఉన్నా అటెమ్ట్ చేయగలిగేలా చదవాలి. అప్పుడే అనుకున్న ర్యాంకు వస్తుంది.
- నాతోపాటు చాలామంది విద్యార్థులు గ్రాండ్ టెస్టులు రాయడం వల్ల మాలో మాకే మంచి పోటీ ఉండేది. దాంతో ఇంకా ఉత్సాహంగా చదివేవాళ్లం. గ్రూప్ స్టడీ, హెల్దీ కాంపిటిషన్ మేలు చేస్తాయి.
- సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, ఏరోజు పార్ట్ ఆరోజు పూర్తి చేసుకోవడం ద్వారా ఒత్తిడి ఉండదు. అప్పుడే విజయం సాధించగలం!

నర్సింగ్ చేశారా? ఇది మీ కోసమే!

ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో హెడ్ కానిస్టేబుల్ పోస్టులు

ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ) హెడ్ కానిస్టేబుల్ (మిడ్‌వైఫ్) గ్రూప్ సి (నాన్-గెజిటెడ్ అండ్ నాన్‌మినిస్టీరియల్) పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ (పీఈటీ), ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ), రాత పరీక్ష, ప్రాక్టికల్, మెడికల్ ఎగ్జామినేషన్‌ల ఆధారంగా ఈ ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.

మొత్తం 81 పోస్టుల్లో అన్‌రిజర్వుడ్‌కు 34, ఓబీసీకి 22, ఎస్సీకి 12, ఎస్టీకి 06, ఈడబ్ల్యూఎస్‌కు 07 కేటాయించారు. ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 10 శాతం ఖాళీలను రిజర్వు చేశారు. వీరు అందుబాటులో లేనట్లయితే ఈ పోస్టులకు నాన్-ఈఎస్ఎం అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అభ్యర్థులు పదోతరగతి, ఆగ్జిలరీ నర్సింగ్ మిడ్‌వైఫరీ (ఏఎన్ఎం) కోర్సు పాసవ్వాలి. సెంట్రల్ లేదా స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్టర్ కావాలి. వయసు 18-25 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 3 నుంచి 8 ఏళ్ల మినహాయింపు వర్తిస్తుంది.

ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ (పీఈటీ)లో భాగంగా పరుగు, లాంగ్‌జంప్, హైజంప్ నిర్వహిస్తారు. అభ్యర్థులు ప్రతిదాంట్లోనూ అర్హత సాధించాలి. 800 మీటర్ల పరుగును 4 నిమిషాల 45 సెకన్లలో ముగించాలి. 9 అడుగుల లాంగ్‌జంప్, 3 అడుగుల హైజంప్‌లను మూడు ప్రయత్నాల్లో సాధించాలి. ఇది అర్హత పరీక్ష మాత్రమే. దీనికి మార్కులు ఉండవు. దీంట్లో నైపుణ్యాన్ని ప్రదర్శించినవారిని ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ)కు ఎంపికచేసి శారీరక కొలతలు తీసుకుంటారు. అభ్యర్థుల ఎత్తు 157 సెం.మీ. ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 147.5 సెం.మీ. ఎత్తు ఉండాలి. వయసు, ఎత్తులకు తగినంత బరువు ఉండాలి. దీంట్లో అర్హత సాధించిన వారిని రాత పరీక్షకు ఎంపికచేస్తారు.

● పీఈటీ సమయంలో గర్భం ధరించిన మహిళలకు ప్రసవానంతరం ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రసవమైన ఆరు వారాల తర్వాత వీరు వైద్యులు జారీచేసిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి.

రాత పరీక్ష

ఈ పరీక్ష తేదీ, ప్రదేశాలను తెలియజేస్తూ అభ్యర్థులకు ఆన్‌లైన్ ద్వారా అడ్మిట్ కార్డులను జారీచేస్తారు. వీటిని ఐటీబీపీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. రాత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. వ్యవధి 2 గంటలు. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుంది. మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్షను ఓఎంఆర్, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్... ఈ రెండింటిలో ఏ విధానంలో నిర్వహించేదీ తర్వాత తెలియజేస్తారు. ప్రశ్నపత్రంలో 5 భాగాలుంటాయి. 1) జనరల్ నాలెడ్జ్ అండ్ రీజనింగ్ - 10 ప్రశ్నలు, 10 మార్కులు. 2) జనరల్ అవేర్‌నెస్ - 10 ప్రశ్నలు, 10 మార్కులు. 3) న్యూమరికల్ ఆప్టిట్యూడ్ - 10 ప్రశ్నలు, 10 మార్కులు. 4) ఇంగ్లిష్/హిందీ కాంప్రహెన్షన్ - 10 ప్రశ్నలు, 10 మార్కులు. 5) ట్రేడ్/ప్రొఫెషన్ రిలేటెడ్- 60 ప్రశ్నలు, 60 మార్కులు ఉంటాయి. మొత్తం 100 మార్కులు. ఇది అర్హత పరీక్ష మాత్రమే. రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్ట్‌ను తయారు చేస్తారు. తర్వాత మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహించి అభ్యర్థుల తుది ఎంపిక చేస్తారు.

దరఖాస్తు
గడువు: 08.07.2023
వెబ్‌సైట్: https://recruitment.itbpolice.nic.in/

- **ట్రేడ్/ ప్రొఫెషనల్ రిలేటెడ్ సబ్జెక్టుల సిలబస్‌లో..** 1) కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్, 2) ప్రైమరీ హెల్త్‌కేర్ నర్సింగ్ 3) చైల్డ్ హెల్త్ నర్సింగ్ 4) మిడ్‌వైఫరీ 5) కమ్యూనిటీ హెల్త్ అండ్ హెల్త్ సెంటర్ మేనేజ్‌మెంట్ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. రాత పరీక్షలో అన్‌రిజర్వుడ్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 35 శాతం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులు 33 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. దీంట్లో అర్హత పొందినవారి డాక్యుమెంట్స్ తనిఖీ చేసి.. ప్రాక్టికల్ ఎగ్జామినేషన్‌కు పంపిస్తారు.

ప్రాక్టికల్ ఎగ్జామినేషన్: దీన్ని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తారు. దీంట్లో వైవాకు 40, ఇన్‌స్ట్రుమెంట్స్ ఐడెంటిఫికేషన్‌కు 30, ప్రొసీజర్స్‌కు 30.. మొత్తం 100 మార్కులు. ఇది అర్హత పరీక్ష మాత్రమే. రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్ట్‌ను తయారు చేస్తారు. తర్వాత మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహించి అభ్యర్థుల తుది ఎంపిక చేస్తారు.

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో నాన్‌టీచింగ్ సిబ్బంది

దేశంలోనే మొదటిది... విస్తీర్ణంలో అతి పెద్దది అయిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - ఖరగ్‌పూర్.. 153 నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. విద్యార్హతలు, అనుభవం ఆధారంగా అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌ను తయారుచేసి.. ట్రేడ్‌టెస్ట్ లేదా ఇంటర్వ్యూకు పిలుస్తారు.

జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 19, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 5, జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ 30, జూనియర్ ఇంజినీర్/ ఆర్కిటెక్ట్ 22, మెడికల్ ల్యాబొరేటర్ టెక్నీషియన్ (ఫిజియోథెరపీ) 1, స్టాఫ్‌నర్స్ 12, సీనియర్ ల్యాబొరేటర్ ఇన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ 2, ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్ 5, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ ((గ్రేడ్-2) 3, జూనియర్ అసిస్టెంట్ 20, జూనియర్ టెక్నీషియన్/ జూనియర్ ల్యాబొరేటర్ అసిస్టెంట్ 23, సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ 5, డ్రైవర్ (గ్రేడ్-2) 6 పోస్టులు ఉన్నాయి.

1. జూనియర్ ఎగ్జిక్యూటివ్: డిగ్రీతోపాటు కంప్యూటర్ నాలెడ్జ్.. ఆఫీసు పనిలో మూడేళ్ల అనుభవం ఉండాలి. ఎంఎస్-వర్డ్, ఎంఎస్-ఆఫీస్ పరిజ్ఞానం, ఫైల్స్, నోటింగ్, డ్రాఫ్టింగ్ తెలిసి ఉండాలి. 30 ఏళ్లు మించకూడదు.

2. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్: బీకాం/బీబీఏ (ఫైనాన్స్)/ఎంబీఏ (ఫైనాన్స్)తోపాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. కంప్యూటర్ నాలెడ్జ్‌తో, అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్, ఫైనాన్షియల్ అకౌంటింగ్, ట్యాలీ, ఎంఎస్-వర్డ్, ఎంఎస్-ఆఫీస్ తెలిసివుండాలి. ఫైల్స్ మెయింటెనెన్స్, నోటింగ్, డ్రాఫ్టింగ్ తెలియాలి.

3. జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్: ఇంజినీరింగ్ డిప్లొమా/ బీఎస్సీ లేదా తత్సమాన డిగ్రీ, మూడేళ్ల అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్స్, ఎలక్ట్రానిక్ ఇన్‌స్ట్రుమెంట్స్, రిపేరింగ్ అండ్ మెయింటెనెన్స్, వర్కుషాప్/ ల్యాబొరేటరీ/ పరిశ్రమలోని పరికరాల నిర్వహణలో పరిజ్ఞానం, అనుభవం అవసరం.

4. జూనియర్ ఇంజినీర్/ జూనియర్ ఆర్కిటెక్ట్: ఇంజినీరింగ్/ ఆర్టిటెక్చర్ డిగ్రీతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా ఇంజినీరింగ్/ ఆర్టిటెక్చర్ డిప్లొమా, మూడేళ్ల అనుభవం ఉండాలి. కంప్యూటర్ నాలెడ్జ్, డిజైన్, ఎస్టిమేషన్, కన్‌స్ట్రక్షన్, బిల్డింగ్ మెయింటెనెన్స్ అనుభవం అవసరం.

5. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఫిజియోథెరపీ): ఫిజియోథెరపీ డిగ్రీ, మూడేళ్ల అనుభవం ఉండాలి.

6. స్టాఫ్ నర్స్: ఇంటర్మీడియట్/ 10+2/ తత్సమాన పరీక్షతో జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ పాస్ అవ్వాలి. మూడేళ్ల అనుభవం ఉండాలి.

7. సీనియర్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్: లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్/ తత్సమాన డిగ్రీ పాసవ్వాలి. లైబ్రరీ/ విద్యాసంస్థల్లో మూడేళ్లు పని చేసిన అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో ఏడాది సర్టిఫికెట్ కోర్సు చేసినవారికి ప్రాధాన్యం.

8. ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్: ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ పాసవడంతోపాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. యూనివర్సిటీ/రాష్ట్ర/జాతీయ స్థాయిలో స్పోర్ట్స్, గేమ్స్/ స్విమ్మింగ్/ హాకీ/ జిమ్నాస్టిక్స్/ వాలీబాల్/ బ్యాడ్మింటన్/ వెయిట్ లిఫ్టింగ్/ టెన్నిస్/ టేబుల్ టెన్నిస్/ అథ్లెటిక్స్/ స్క్వాష్ ఆడించిన అనుభవం ఉండాలి.

9. అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గ్రేడ్-2: డిగ్రీతోపాటు మూడేళ్ల ఉద్యోగానుభవం అవసరం. ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ప్రాధాన్యమిస్తారు. లైట్ వెహికల్/మోటార్ సైకిల్ నడపడం, ఫైర్ అలారమ్స్ నిర్వహణ తెలియాలి.

10. జూనియర్ అసిస్టెంట్: డిగ్రీతోపాటుగా కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. ఎంఎస్-వర్డ్, ఎంఎస్-ఎక్సెల్ తెలియాలి. కంప్యూటర్ పైన నిమిషానికి 35 పదాలు టైప్ చేయగలగాలి.

11. జూనియర్ టెక్నీషియన్/ జూనియర్ ల్యాబొరేటరీ అసిస్టెంట్: బీఎస్సీ/ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి. వైర్‌మెన్ లైసెన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం అవసరం.

12. సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్: ఇంటర్మీడియట్/ 10+2 పాసవడంతోపాటు సంబంధిత రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ప్రాధాన్యమిస్తారు.

13. డ్రైవర్ గ్రేడ్-2: పదో తరగతి పాసవడంతోపాటు హెవీ, లైట్ వెహికల్ లైసెన్స్, మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా పదోతరగతి, ఐటీఐ (ఆటోమొబైల్/తత్సమానం)తోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి.

1 నుంచి 9 పోస్టులకు 05.07.2023 నాటికి గరిష్ఠ వయసు 30 సంవత్సరాలు. 10 నుంచి 13 పోస్టులకు గరిష్ఠ వయసు 25 సంవత్సరాలు.

దరఖాస్తు ఫీజు: రూ.500. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ/ మహిళలకు రూ.250.
దరఖాస్తుకు చివరి తేదీ: 05.07.2023
వెబ్‌సైట్: www.iitkgp.ac.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్, విజయవాడల్లో

ఆపరేషన్స్

సంస్థ: హ్యాపీ వెకేషన్స్ టూర్స్ అండ్ ట్రావెల్స్
స్టైపెండ్: నెలకు రూ.16,000-40,000
దరఖాస్తు గడువు: జూన్ 23
అర్హతలు: ఇంగ్లిష్, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/568245

కైకలూరు, విజయవాడల్లో

సాఫ్ట్‌వేర్ టీచింగ్ (ఫ్యాకల్టీ)

సంస్థ: పింక్‌మూన్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జూన్ 25
అర్హతలు: బూట్‌స్ట్రాప్, సీ ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, జావా, ఎంఎస్-ఎక్సెల్, పీహెచ్‌పీ, పైతాన్, ఎస్‌క్యూఎల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/46f7b8

వర్క్ ఫ్రమ్ హోమ్

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: రిలై సర్వీస్
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: జూన్ 29
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, యానిమేషన్, కోరల్‌డ్రా, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b30017

మార్కెటింగ్

సంస్థ: వెబ్‌నెస్ట్ మెటావర్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: జూన్ 30
అర్హతలు: ఇంగ్లిష్, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c5adb2

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

మనూ, హైదరాబాద్‌లో టీచింగ్ పోస్టులు

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) 47 టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. ప్రొఫెసర్, 2. అసిస్టెంట్ ప్రొఫెసర్, 3. ప్రొఫెసర్-కమ్-డైరెక్టర్, 4. అసోసియేట్ ప్రొఫెసర్, 5. అసోసియేట్ ప్రొఫెసర్ - కమ్ - డిప్యూటీ డైరెక్టర్, 6. అసిస్టెంట్ ప్రొఫెసర్ - కమ్ - అసిస్టెంట్ డైరెక్టర్, 7. హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, 8. లెక్చరర్
విభాగాలు: ఎడ్యుకేషన్, అరబిక్, హిందీ, ఉమెన్ ఎడ్యుకేషన్, పొలిటికల్ సైన్స్, జువాలజీ, బోటనీ, ఫిజిక్స్, సోషల్ వర్క్, సోషియాలజీ తదితరాలు.
అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం ఉండాలి.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500. ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగులు, మహిళలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: 21.06.2023.
దరఖాస్తు హార్డ్ కాపీ స్వీకరణకు చివరి తేదీ: 27.06.2023.
వెబ్‌సైట్: https://manuu.edu.in/

ప్రవేశాలు

నిమ్స్‌లో బీఎస్సీ (నర్సింగ్)

హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) బీఎస్సీ (నర్సింగ్) కోర్సులో ప్రవేశానికి తెలంగాణ రాష్ట్ర విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
మొత్తం సీట్లు: 100 **కోర్సు వ్యవధి:** నాలుగేళ్లు.
అర్హత: కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి. టీఎస్ ఎంసెట్-2023లో అర్హత సాధించి ఉండాలి.
వయసు: 17 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: టీఎస్ ఎంసెట్-2023లో పొందిన ర్యాంకు ఆధారంగా.
దరఖాస్తు రుసుము: ఓసీ, బీసీలకు రూ.2,500; ఎస్సీ/ఎస్టీలకు రూ.2,000.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 28-06-2023.
అప్లికేషన్ హార్డ్ కాపీ స్వీకరణకు చివరి తేదీ: 03-07-2023.
మొదటి దశ కౌన్సెలింగ్: 05-08-2023.
వెబ్‌సైట్: https://www.nims.edu.in/

బీఎస్సీ (అలైడ్ హెల్త్ సైన్సెస్)

హైదరాబాద్‌లోని నిమ్స్ బీఎస్సీ (అలైడ్ హెల్త్‌సైన్సెస్) కోర్సులో ప్రవేశానికి తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
మొత్తం సీట్లు: 100
1. బీఎస్సీ(అనస్తేషియా టెక్నాలజీ): 10
2. బీఎస్సీ(డయాలసిస్ థెరపీ టెక్నాలజీ): 20
3. బీఎస్సీ(కార్డియోవాస్కులర్ టెక్నాలజీ): 12
4. బీఎస్సీ(ఎమర్జెన్సీ అండ్ ట్రామా కేర్ టెక్నాలజీ): 08
5. బీఎస్సీ(రేడియోగ్రఫీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ): 10
6. బీఎస్సీ(మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ): 12
7. బీఎస్సీ(న్యూరో టెక్నాలజీ): 06
8. బీఎస్సీ(పెర్ఫ్యూజన్ టెక్నాలజీ): 04
9. బీఎస్సీ(రేడియేషన్ థెరపీ టెక్నాలజీ): 04
10. బీఎస్సీ(రెస్పిరేటరీ థెరపీ టెక్నాలజీ): 10
11. బీఎస్సీ(ట్రాన్స్‌ప్యూజన్ మెడిసిన్): 04
కోర్సు వ్యవధి: నాలుగేళ్లు(ఇంటర్న్‌షిప్‌తో సహా).
అర్హత: ఇంటర్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ) లేదా బ్రిడ్జ్ కోర్సు ఇంటర్ (బయాలజీ, ఫిజికల్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. టీఎస్ ఎంసెట్-2023లో అర్హత సాధించి ఉండాలి.
వయసు: అభ్యర్థులకు ప్రవేశ విద్యాసంవత్సరం డిసెంబర్